## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:265 | ఆదివారం 27-04-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# అన్ని వర్గాల ఆకాంక్షలు

## నెరవేర్చడమే మా లక్ష్యం: రేవంత్ రెడ్డి

**సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.**



- రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.12 వేలు అందిస్తున్నట్లు చెప్పారు.
- వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.
- రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.
- ప్రజలకు అవసరమైన విషయాలు సరిగ్గా అర్థం చేసుకునే సామర్థ్యం కాంగ్రెస్‌కు ఉంది అని రేవంత్

హైదరాబాద్: సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు.
" రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు" రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు

### డీడీఎంఎస్‌లో వివిధ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



- అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులు.
- దరఖాస్తు గడువు వచ్చే నెల 5వ తేదీ వరకు.
- ఇతర వివరాలకు 8309037134 నెంబరును సంప్రదించవచ్చు.

దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ వొకేషనల్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్,

2లో



### పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు

**పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలుంటాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.**

పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలుంటాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంసీహెచ్ఆర్‌డీలో నిర్వహించిన 'రోజ్‌గార్ మేళా'లో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన 100 మందికి నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. తుపాకీ పట్టినోడు ఆ తుపాకీకే బలవుతాడని చెప్పారు.

2లో..



### రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి: రాహుల్ గాంధీ

- హైదరాబాద్: గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు.

2లో

కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి.

# రేపటిలోగా వెళ్లిపోండి..

## హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు నోటీసులు

హైదరాబాద్: కేంద్ర హోంశాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

### జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుంది: నిమ్మల



పాలకొల్లు: జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్టిబ్యూటరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు.

2లో

### ఆస్తిలో చెల్లికి వాటా.. కక్షతో తల్లిదండ్రులను హత్య చేసిన కుమారుడు



- ఆస్తి కోసం కన్న తల్లిద ండ్రులను దారుణంగా హత్య చేశాడు ఒక వ్యక్తి. ఈ దారుణ ఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం నడిపూరికల్లాలులో చోటు చేసుకుంది.

2లో

# మత్స్యకారుల జీవితాల్లో

## వెలుగులు నింపుతాం: చంద్రబాబు

**మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.**

- మత్స్యకారుల జీవితాలను మెరుగుపర్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.
- "మత్స్యకారుల సేవలో" పథకం ప్రారంభించారు వేట విరామ సమయంలో ఇచ్చే సాయం రూ.10 వేలు నుంచి రూ.20 వేలకు పెంచారు.
- మొత్తం రూ.259 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.
- శ్రీకాకుళం జిల్లాలో తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ, ప్రజల్లో తెలివితేటలు, నాయకత్వం ఉందని పేర్కొన్నారు.



ఎచ్చెర్ల: మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారి జీవనప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకారులకు ఆర్థిక సాయం పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. మొత్తం రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

2లో..

### పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

బార్ల లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించింది.

2లో

### పోలవరంపై రీసర్వే నిర్వహించాలి: షర్మిల



2లో

# సంపాదకీయం

## సుప్రీంకోర్టు జోలికి రాకండి!



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బిజెపి నాయకులు సుప్రీంకోర్టు మీద విషపూరిత దాడిని ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపకుండా అడ్డుపడుతూ తమిళనాడు గవర్నర్ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పోకడల గురించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ దాడులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నాయకత్వంలోని ధర్మాసనం వక్ఫ్ చట్టానికి సంబంధించి తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి ధన్కర్%ొ%న్యాయమూర్తులు 'ఎలాంటి జవాబుదారీతనం లేని', 'సూపర్ పార్లమెంటు'గా తయారయ్యారని ఆరోపించారు. 'వారికి ఈ దేశపు చట్టాలు వర్తించవని' వాకృచ్చారు. అంతేగాక సంపూర్ణ న్యాయం జరిపించేందుకుగాను కోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న 142 అధికరణం 'ప్రజాస్వామిక శక్తులపై అణు క్షిపణి' లాగా తయారయ్యిందని కూడా సెలవిచ్చారు. బిజెపి ఎంపి నిశికాంత్ దుబే మరింత పైత్య ప్రకోపంతో సిజెఐ సంజీవ్ ఖన్నా లక్ష్యంగా దాడి చేశారు. ఆయనే "దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు" కారకుడు అవుతున్నారని దాడి చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేటట్లయితే పార్లమెంటును మూసుకోవాలని కూడా ఆ ఎంపి మాట్లాడారు.

న్యాయ వ్యవస్థ, పార్లమెంటు తనకు లోబడి వుండాలని ధన్కర్, ఆయన బృందం కోరుకుంటోంది. ఇది రాజ్యాంగ నిర్దేశాలకు వ్యతిరేకమైన విషయం. చట్టసభలు రూపొందించిన శాసనాలను సమీక్షించేందుకు, అవి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించేందుకు సుప్రీంకోర్టుకు అధికారం ఉంది. రాజ్యాంగ సవరణలు కూడా దాని 'మౌలిక స్వభావం' పరిధిలో వున్నాయా అని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చు.

### అసలు కారణం

బిజెపి, పక్షపాతంతో దానికి వంత పాడే ఉపరాష్ట్రపతి వంటి మద్దతుదారులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే ఇటీవల సుప్రీంకోర్టు ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పు కారణం. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చింది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరంకుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి.

వక్ఫ్ చట్టంలో తప్పులు

వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అధ్యక్షతన గల త్రిసభ్య ధర్మాసనం మొదట్లోనే ఆ చట్టంలోని కొన్ని అంశాలు, ఒక మత బృందానికి లేదా అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘించేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. 'వినియోగంలో వక్ఫ్' అన్న భావనను పూర్తిగా లేకుండా చేసే తప్పు నిబంధనలను కోర్టు గమనంలోకి తీసుకుంది. ఈ చట్టం అమలుకు వచ్చేట్లయితే దీని ద్వారా ఒక్క పోటుతో వేలకు వేల వక్ఫ్ ఆస్తులు చెల్లకుండా పోతాయని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించింది. దేవాలయాల ట్రస్టులు బోర్డులలో ముస్లింలను నియమించవచ్చునా అని అడిగింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాల పరిష్కారంలో కలెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు వేసింది.

ఈ విషయంలో మధ్యంతర ఉత్తర్వు రాకుండా అడ్డుకునేందుకోసమే సొలిసిటర్ జనరల్ కోర్టు తుది నిర్ణయం చేసే వరకు కేంద్రం వినియోగంలో వక్ఫ్ అన్న అంశాన్ని మార్చబోదని అధికారికంగా చెప్పారు. కోర్టు తదుపరి విచారణ మే 5వ తేదీన జరగనుంది.

### న్యాయ వ్యవస్థకు బెదిరింపులు

వక్ఫ్ చట్టంపై కోర్టు తీసుకున్న ఈ వైఖరి కరుడుగట్టిన నిశికాంత్ దుబే వంటి బిజెపి నేతలకు దురాగ్రహానికి కారణమైంది. ఉన్నత న్యాయ వ్యవస్థను బెదిరించేవిగా, ఒత్తిడి చేసేవిగా వారి వ్యాఖ్యలను చూడవలసి ఉంది. వారి మాటలను సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. అవి ప్రధాన న్యాయమూర్తిని అవమానించే విధంగా ఉన్నాయని పేర్కొంది. దుబేపై కోర్టు ధిక్కార చర్యల పిటిషన్‌కు అనుమతినివ్వాలని అటార్నీ జనరల్‌ను అభ్యర్థించింది.

అన్ని రాజ్యాంగ వ్యవస్థలను తన అదుపులోకి తెచ్చుకోవాలనే నిరంకుశ ప్రయాణంలో సుప్రీంకోర్టును కూడా వదిలిపెట్టడంలేదు. ఏమైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అది ఉన్నత న్యాయవ్యవస్థను పట్టుకోలేకపోయింది. అది పూర్తిగా లోబడేలా చేసుకోలేక పోయింది.

### స్వతంత్రతను కాపాడుకోవాలి

ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు కేంద్ర ఏజెన్సీలు లక్ష్యంగా చేసుకున్న వారి హక్కులను, బెయిల్ మంజూరును కాపాడే విధంగా తీర్పులు వెలువరించింది. దీంతోపాటు రాష్ట్రాల శాసనసభల హక్కులను కాపాడే విధంగా, గవర్నర్ల అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే విధంగా వ్యవహరించింది. ముస్లింల హక్కులను కాలరాచే చర్యలతో కోర్టు ఏకీభవించలేదనే విధంగా కూడా సంకేతాలు వెలువడ్డాయి. వీటి ఫలితంగానే ఉన్నత న్యాయస్థానంపై మరోసారి దాడి మొదలైంది. అన్ని ప్రజాస్వామ్య శక్తులు గొంతు కలిపి న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు ముందుకు రావాల్సిన సమయం. ఇది సుప్రీంకోర్టును వదిలిపెట్టండి అని నినదించాల్సిన సమయం.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

" హైదరాబాద్ వెళ్లినా.. దిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువ పని చేసేవారు ఇక్కడి వారే. 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే. ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశాను. నేనూ బటన్ నొక్కవచ్చు.. కానీ, మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలి. ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరచాలి. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. గత ప్రభుత్వ హయాంలో రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటితో ఏం చేశారో లెక్కలు కూడా లేవు. గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు. ఎంపీ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఇప్పుడు భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతోంది.

దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటుంది. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

జిల్లా రూపురేఖలు మారుద్దాం: రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం జిల్లా నుంచి వలసలను కట్టడి చేసేందుకు కష్టపడి పని చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. జిల్లా రూపురేఖలు మార్చేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లాలోని మూలపేటలో కొత్తగా పోర్టును పూర్తి చేయబోతున్నట్లు తెలిపారు. తీరప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుంది: నిమ్మల

మొదటి పేజీ తరువాయి

లిక్కర్, శాండ్ మైన్స్, భూముల దోపిడీపైనే జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మండలంలో మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. "వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ మరెక్కడా జరగలేదు. తెలంగాణలో డిస్టిలరీ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుంది" అని నిమ్మల విమర్శించారు.

## ఆస్తిలో చెల్లికి వాటా.. కక్షతో తల్లిదండ్రులను హత్య చేసిన కుమారుడు

మొదటి పేజీ తరువాయి

విజయనగరం: ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను దారుణంగా హత్య చేశాడు ఒక వ్యక్తి. ఈ దారుణ ఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం నడిపూరికల్లాలులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తన తల్లిదండ్రులు ఆస్తిలో చెల్లికి వాటా ఇవ్వడంతో రాజశేఖర్ అనే వ్యక్తి వారిపై కక్ష పెంచుకున్నాడు. ఈ విషయంపై కుమారుడితో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. కుమార్తెకు ఇచ్చిన భూమిని చదును చేస్తుండగా తనను అడ్డుకోవడంతో తల్లిదండ్రులతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం అప్పలనాయుడు (55), జయ (45)లను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బార్ల లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించింది. ఏడాదికి బార్ల లైసెన్స్ ఫీజును రూ.5 లక్షలుగా నిర్ధరించింది. 3 స్టార్, పైస్థాయి హొటళ్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీని రూ.66 లక్షల నుంచి రూ.25 లక్షలకు కుదించింది. నాన్ రిఫండబుల్ ఛార్జీని రూ.20 లక్షలుగా నిర్ధరించింది. ఫీజులు తగ్గించాలన్న హొటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్టార్ హొటళ్లు ఉన్నచోట బార్ లైసెన్స్‌ల జారీపై నియంత్రణ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబరు 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీకి పుణె కోర్టు సమన్లు..



లండన్ పర్యటన సమయంలో స్వాతంత్ర్య సమరయోధుడు సావర్కర్‌ను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా పుణె కోర్టు ఆయనకు సమన్లు జారీ చేసింది.

ఇంటర్నెట్‌డెస్క్: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి పుణె కోర్టు శనివారం సమన్లు జారీ చేసింది. లండన్ పర్యటన సమయంలో స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ సమన్లు అందాయి.

లండన్ పర్యటన సమయంలో రాహుల్ సావర్కర్‌ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ రాహుల్‌పై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు గతంలో తేల్చారు. కాగా.. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం మే 9న ఆయన తమముందు హాజరుకావాలని కోరుతూ సమన్లు జారీ చేసింది.

సావర్కర్‌పై రాహుల్‌వి బాధ్యతారహిత వ్యాఖ్యలు

కాగా.. భారత్ జోడో యాత్ర సమయంలో వీర్ సావర్కర్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ఇటీవల హైకోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. వాటిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం

## రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు.

## భారాస 10 ఏళ్లలో సాధించలేదని.. ఏడాదిన్నరలో సాధించాం: ఉత్తమ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం నాసిరకం పనులతో ప్రాజెక్టులను నాశనం చేసిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకూ ప్రమాదం పొంచి ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, ఇంత మొత్తంలో వృథా చేస్తే ఇతర దేశాల్లో పెద్ద శిక్షలు పడేవన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.

"రూ.వేల కోట్లు అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కట్టారు. కాళేశ్వరం, అన్నారం, సుందిళ్ల నిరుపయోగంగా ఉన్నా కూడా అత్యధిక పంట పండింది. యాసంగిలో 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. తాజాగా సీతారామసాగర్, సీతమ్మసాగర్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. ఏడాదిన్నరగా మేం చేసిన కృషి ఫలించింది. తెలంగాణకు ఇది పెద్ద ముందడుగు. దశాబ్దకాలంగా భారాస సాధించలేనిది.. మేం ఏడాదిన్నరలోనే సాధించాం. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగకరం. ఈ రెండు ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## డీడీఎంఎస్‌లో వివిధ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవతరగతి అని వివరించారు.

రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చే నెల 5వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

## పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి

పహల్గాం ఘటన ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి అంగీకరించారని గుర్తుచేశారు. భిక్షమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్‌ను చూసి ఓర్వలేకపోతోందని విమర్శించారు. ప్రధాని మోదీ తీసుకునే కఠిన నిర్ణయాలకు అంతా అండగా నిలవాలన్నారు. రోజ్‌గార్ మేళాలో కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు బండి సంజయ్ అభినందనలు తెలిపారు. ఇష్టపడి పనిచేసి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి కూడా అందేలా చేయాలన్నారు.

## ముంబయి దాడులతో నాకు సంబంధం లేదు.. విచారణలో తహవ్వుర్ రాణా

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా నుంచి తీసుకొచ్చిన 26/11 ముంబయి ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా ప్రస్తుతం జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు. ఈ క్రమంలో ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఇటీవల అతడిని విచారించారు. ఈ విచారణకు అతడు సహకరించకుండా.. తప్పించుకునే రీతిలో సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది.

పోలీసులు దాదాపు 8 గంటలు రాణాను విచారించారు. ఈ విచారణలో ముంబయి ఉగ్రదాడుల తో తనకు ఎలాంటి సంబంధం లేదని రాణా పేర్కొన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, తన 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' అనేది చట్టబద్ధమైనదని, దానికి, ఉగ్రవాద కార్యకలాపాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపాడు. అయితే, విచారణకు సహకరించుకుండా తప్పించుకునే రీతిలో సమాధానాలు ఇస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్ అనేది రాణాకు సంబంధించిన ఒక వ్యాపార సంస్థ. ఇక, తహవ్వుర్ రాణాపై త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి ఇటీవల రాణాను జాతీయ దర్యాప్తుసంస్థ బృందం భారత్‌కు తీసుకొచ్చింది. అతడిని 18 రోజుల కస్టడీకి అప్పజెపుతూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దీంతో ఎన్ఐఏ అతడిని విచారించడం మొదలుపెట్టింది. ముంబయి దాడులకు సూత్రధారులను గుర్తించే పనిని మొదలుపెట్టింది.

## పాక్ హ్యాకర్లతో ముప్పు.. భారత్ అలర్ట్

పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. దీంతో ఇరుదేశాలు దౌత్య సంబంధాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ హ్యాకర్లతో ముప్పు పొంచిఉందని నిఘా వర్గాలు ప్రకటించడంతో భారత్ అప్రమత్తమైంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ ఆధారిత హ్యాకర్లు ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో భారత ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ అలర్ట్ జారీ చేసింది. ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీలు తమ సైబర్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసుకోవాలని అధికారులకు సూచించింది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి.

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 26**
మహాబూబాబాద్ జిల్లా మే నేల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతు పాఖాల కొత్తగూడ, గంగార%శీ% మండలాల పరిధిలో గల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ముఖ్య కార్యకర్తల సమావేశం పాఖాల కొత్తగూడ లోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆఫసులో సాంబరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె . మదార్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో కార్మిక రంగానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 44 కార్మిక చట్టాలను సవరణ చేసి 4కోడ్ లుగా చేసిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన యావత్ దేశ కార్మిక వర్గ హక్కుల కు భంగం




కలిగే విధంగా వ్యవహరిస్తూ,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఈ కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. అంతే కాకుండా సమాన పనికి సమాన వేతం ఇవ్వడలేదన్నారు. కనీస వేతనం నెలకి 26వేయిలు ఇవ్వాలని కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అసంఘటితరంగ కార్మికులకు భద్రతతో కూడిన వేతనాలు ఇవ్వాలని, వారికి భద్రత కల్పించాలని అనేక సంవత్సరాలనుండి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తుంది అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకుండా, కార్మికుల ఎడల ద్వంద వైఖరి అవలంభిస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి కార్మిక చట్టాల సవరణను ఆపి,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ హక్కులను రక్షించుకోవడం కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచే విధంగా మే నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా మండల నాయకులు కె.భాస్కర్ రెడ్డి, గుండె శ్రీను, రాంబాబు, గట్టి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద




- **ఉగ్రమూకల దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 27**
కూకట్పల్లి ఆల్విన్ కాలనీ పరిధిలో జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాది దాడి లో మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హొటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసిన పి ఎ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని,ఉగ్రదాడి అమానుషం అని, జరిగిన సంఘటన చాలా బాధ కలిగించినది అని,ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు, మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నాను, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని పిఎసి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గాంధీ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని పిఎసి చైర్మన్ గాంధీ కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమపాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి ఐటిడిఎ పిడి చిత్ర మిశ్రా

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్.26**
మహబూబాబాద్, జిల్లా లోగిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపబడుచున్న ఆవుమపాఠశాలలు, వసలు గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభవమై నాటికి ప్రధానోపాధ్యాయులు, డిప్యూటి వార్డేన్లు, ఇంజనీరింగ్ అదికారులతో సమన్వయం చేసుకొని, పాటశాలలోని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా, అన్ని సౌకర్యాలు సమకూర్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, దీనికి హెడ్ మాస్టర్, వార్డెన్ లు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలిని ఐ టి డి ఏ . ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా అన్నారు.శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్ మండలంలోని



ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి, టాయిలెట్ల డైనింగ్, రూఫ్, కాంపౌండ్ వాల్, మైనర్, మేజర్ రిపేర్లు వెంటనే మరమ్మత్తులు చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం, హెచ్.ఎం. కోటేశ్వరి, ఇంజనీరింగ్ అదికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కూకటి వేళ్ళతో సహా ఏరి పారేయండి

- **పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుల్లూరి నర్సింగరావు**

**జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 26 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడికి వ్యతిరేకంగా అమరులైన హిందూ పర్యాటకులకు అశ్రు నివాళులర్పిస్తూ ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్స్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు పుల్లూరి నర్సింగరావు నివాళులర్పించారు. పిరికిపందలైన ఉగ్రవాదులు ఉగ్రరూపం దాల్చి అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఈ దుశ్చర్యను దీనికి సహకరించే దుష్టశక్తులను అంతమందించడానికి దేశమంతా ఏకమై హిందువులంతా ఏకమై ఏక తాటిగా నడవాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జమ్మూ కాశ్మీర్ పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం మేము ఈ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉంది ఇలాంటి సమయంలో దేశ ప్రజలంతా సమైక్యంగా నిలబడాలి ముఖ్యంగా ఈ దాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మేము ప్రార్థిస్తున్నాము అలాగే కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.కాశ్మీర్ లో జరిగిన మరణకాండ కు కారకులైన వారిని కూకటి వేళ్ళతో సహా



ఉగ్రవాదులను త్వరగా పట్టుకొని అత్యంత కిరాతకంగా శిక్షించాలని మేము, యావత్ భారతదేశం కోరుకుంటుంది. ఇలాంటి సంఘటనలు ఇంకెప్పుడు జరగకుండా ఉగ్రవాదుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఈ ఉగ్రవాదులకు అండగా ఉన్న పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మేమందరం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము.కాశ్మీర్ చూడ్డానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు అంతే కఠినంగా ప్రభుత్వం ఉగ్రవాదులను మట్టు పెట్టాలని కోరుకుంటున్నాము మన దేశ ప్రజలందరూ ఏకం కావాలని ఐకమత్యంగా ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

- **ముఖ్యఅతిథులుగా హజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.26)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు.'భూభారతి'తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు.నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరణి పై పోరాటం చేసామన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీయం రేవంత్ రెడ్డి అధికారంలో రాగానే ధరణిని బంగాలకాతంలో కలిపి కొత్త చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం భూభారతి చట్టాన్ని తీసుకోచ్చారని అన్నారు.అదే విదంగా అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డీవో




కృష్ణారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవ్ సింగ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,స్థానిక మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,నాయకులు గడ్డం బాల్ రెడ్డి,బెజ్జంకి నరేందర్ రెడ్డి,భువనగిరి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,అధికారులు,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు లేకుంటే మానవుడు బ్రతుకలేడు......



- **హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న.....**

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 26**
హన్మకొండలో పిస్తా కన్వర్షన్ హొటల్లో లో జరిగిన మా మేనా భావ అకేర్ న్యూస్ ఎడిటర్( ఎక్స్ ఆంధ్రజ్యోతి చిఫ్ బ్యూరో ) చిలుముల్ల సుధాకర్ భాగ్య కుమార్తె హిమ బిందు. సంజు ల ఎంగేజ్ మెంట్ వేడుకల్లో మనుకోట నుంచి వెళ్లి కాబోయే నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి కుండీలో మల్లే మొక్కలను ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ....... రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి 16 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటుకుంటు.దీనిలో భాగంగా మొక్కలు నాటలని సంకల్పంతో ఈ రోజు హన్మకొండ కు వెళ్లి మొక్కలు ఇచ్చానని అన్నారు.మొక్కలు నాటే విధంగా ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్లు కొండపాకల కృష్ణ పాల్గొన్నారు.

# కొత్తపేట గంధంపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ వార్షికోత్సవాలు....



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి గ్రామంలో బొడ్రాయి దేవతలను ప్రతిష్ఠంచి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా ఈ రోజు గ్రామస్తులు బొడ్రాయి పండుగ వార్షిక ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గారు, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ హాజరై ముత్యాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. బొడ్రాయి జలాభిషేకానికి గ్రామంలోని ఆడపడుచులు, మహిళలు పెద్ద ఎత్తున బొడ్రాయికి నైవేద్యాలు సమర్పించి జలాలతో అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# చలో వరంగల్ సభను జయప్రదం చేయండి..

- **సభకు లక్షలాదిగా తరలిరండి..**
- **కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడదాం..**
- **బిఆర్ఎస్ సుపరిపాలన తీసుకొద్దాం..**
- **బయ్యారం మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాతా గణేష్ పిలుపునిచ్చారు.**



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26**
ఏప్రిల్ 27న ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రజితోత్సవ భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని బయ్యారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాతా గణేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి నేటికి 25 సంవత్సరాల అయిందని ఈ పాతికేళ్ల ప్రస్థానంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని అపూర్వ విజయం సాధించిందని వారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ అనేక పోరాటాలు చేసి తన ప్రాణాలను తునప్రియంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్ర ప్రజల కన్నీళ్లను తుడిచారని వారు తెలియజేశారు. నాడు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సుఖ సంతోషాలతో సంక్షేమ పథకాలతో అభివృద్ధి పదంలో ముందుకు నడిచారని వారన్నారు. కానీ ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అప్పటినుంచి తెలంగాణలో కరువు కాటకాలు అవినీతి పరిపాలన సఖ్యత లేక రాష్ట్రాన్ని మరో 50 ఏళ్లు వెనక్కి తీసుకుపోయారని వారి మండిపడ్డారు. నష్టపోయిన తెలంగాణను గాడిన పెట్టాలంటే మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాల్సిందేనని వారు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వస్తే తెలంగాణలో సంక్షేమ పథకాలు అభివృద్ధి పరుగులు పెట్టె దేశంలో ఉన్న నెంబర్ వన్ రాష్ట్రంగా అవతరిస్తుందని వారు పేర్కొన్నారు.

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

- భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్
- సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం
- ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం
- ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు






**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపం, గార్ల ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు రెవెన్యూకె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 పై అవహన కల్పించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు, గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారు, ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు, దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు,అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు, రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు,గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు, ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు, గతంలో సాదా బైనామా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి కి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ పంపిణీ, స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు, రైతు రుణమాఫీ, రైతు భరోసా బోనస్, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు, 6గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె .వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని ,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ, గెట్ టు పంచాయితీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, ఏడీప ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్లు బి.విజయ, శారద, ఎంపిడిఓలు విజయలక్ష్మి, మంగమ్మ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, దుర్గప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది రహీం ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.26)**
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్,ఎం ఏ రహీం తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం రోజున ప్రముఖ న్యాయవాది,అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం ఎ రహీం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్,ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.26)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగొముల గ్రామానికి చెందిన కొలిచెలిమె చిన్న సత్తయ్యకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.22000/-వేల రూపాయల చెక్కను బీబీనగర్ సింగిల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవ్ సింగ్,నెమరగొముల గ్రామం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొరిమిల్లా కృష్ణ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## భద్రాచలం నూతన సీఐ గా శ్రీమండేపల్లి నాగరాజు.



**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భద్రాచలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా శ్రీ నాగరాజు నియమితులయ్యారు. శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు

## వికెడివి కళాశాలలో ఇంటర్ విద్యార్థులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**
అశ్వారావుపేట లోని స్థానిక వికేడివిఎస్ కళాశాల లోని 2024-25 వ సంవత్సరాలలో ఇంటర్ ఫలితాల్లో సెకండ్ ఇయర్ ఎంపీసీ లో 993 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థిని నీ అభినందించారు.అలాగే అత్యధిక మార్కులు సాధించిన 17 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి మరియు బిఆర్ఎస్ నాయకులు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యలో రాణించే వారికి ప్రపంచంలో ఎక్కడైనా మంచి విలువ వస్తుందని, చదువు అనేది కష్టంతో కాదు ఇష్టం తో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చని, మీరు ఇలాగే చదివి మరింత ఉన్నత స్థానానికి చేరాలని కోరారు.అలాగే విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ ను అందించే కళాశాల ప్రిన్సిపాల్ శేషు బాబు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా.ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి యూస్. ప్రకాష్ రావు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు.సంపూర్ణ,మండల నాయకులు తాడేపల్లి.రవి,యువజన విభాగం మోటూరి.మోహన్, దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దార. మల్లికార్జున్ రావు ప్రిన్సిపల్ శేషు బాబు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక బ్రాహ్మణ ఉపనయనములు & వివాహ పరిచయ వేదిక.



**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భద్రాచలం దివ్య క్షేత్రంలో మే నెల 4వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల 11 నిమిషములకు సామూహిక ఉపనయనములు, సాయంత్రం 4 గంటలకు వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ అఫీషియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు బ్రాహ్మణ వేదిక నాయకులు తెలియజేశారు. ఈరోజు భద్రాచలంలో శృంగేరి మహాసంస్థానం శ్రీ అంబాసత్రం లో జరిగిన సమావేశంలో ముందుగా కాశ్మీర్ పెహల్గాం లో ఉగ్రవాదుల కాల్పులలో మరణించిన వారికి ఆత్మ శాంతిని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. ఉగ్రవాదులకు అండగా ఉన్న దేశద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈరోజు జరిగిన సమావేశంలో రామా వజ్జల. రవికుమార్, పలివెల. సాంబశివరావు, హరి. రాంప్రసాద్, మోహన శర్మ, కృష్ణార్జునరావ్, పీవీ నరసింహారావు, కెవిఎస్ శర్మ,రామచంద్ర రావు, రాజారావు, బుక్క. పట్నం రామాచార్యులు, మంత్రి ప్రగడ. నరసింహారావు, విజయ్ గోపాల్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలతో భారీ ర్యాలీ హిందుస్థాన్ జిందాబాద్ అంటూ దద్దరిల్లిన అశ్వారావుపేట



**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట**
జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పులకు నిరసనగా అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అన్ని రకాల వ్యాపారస్తులు సంపూర్ణ బంద్ పాటించారు.అలాగే అశ్వారావుపేట లోని స్థానిక రింగ్ రోడ్ సెంటర్ నుండి 9.30 నిమిషాల నుండి ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో అన్ని రకాల వ్యాపారస్తులు,మరియు కులమతాలకు అతీతంగా,అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ బిఆర్ఎస్, బీజేపీ, టీడీపీ,సిపిఎం, సీపీఐ, జనసేన, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పాకిస్థాన్ డౌన్ డౌన్ హిందుస్థాన్ జిందాబాద్ పాకిస్థాన్ ఖబడ్దర్ అంటూ భారీగా నిరసన ర్యాలీ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో అన్నీ పార్టీలా రాజకీయా నాయకులు వ్యాపారస్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- జడల యశిల్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు,జెవైజి ఫౌండేషన్ అధినేత



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.26)**
జనసముద్రం న్యూస్ భువనగిరి:-కాశ్మీర్ లోని వహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు,జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.జమ్మూ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు.మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు.దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం:-ఓర్సు ముత్యాలు



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26: డిండి :-**
గులాబీ జెండా 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నేడు అనగా ఆదివారం వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభను రాష్ట్ర నలుమూలల నుండి పార్టీ శ్రేణులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలం వావిల్కోల్ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఓర్సు ముత్యాలు శనివారం కోరారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ముల్లి పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.26)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-కీసర మండలం చీర్యాల శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ చిర్యాల ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మి నారాయణ ఆహ్వాన మేరకు శనివారం రోజున స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నామని తెలిపారు.ఈ కార్యాలయంలో రాంపల్లి కౌన్సిలర్ నరేష్ గౌడ్,నాయకులు గోదా గణేష్ యాదవ్,కొమ్మిడి విక్రమ్ రెడ్డి,రాము గౌడ్,మెడికల్ శంకర్,రమేష్ యాదవ్,సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్ - 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.

**డిఆర్ఓ విజయ సారథి**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 26:- రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కొరకు ఈనెల 30న జిల్లాలో జరిగే పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ సారథి ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాలీసెట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో డిఆర్ఓ సమన్వయ సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఆయా పరీక్ష కేంద్రాలలో ముందస్తుగా ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఆదేశించారు.ధర్మవరం,కదిరి హిందూపురం పాలిటెక్నిక్ కళాశాలల పరిధిలో నిర్వహిస్తున్న 15 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ధర్మవరం ప్రిన్సిపాల్ మరియు పాలీసెట్ కోఆర్డినేటర్ జే.వి.సురేష్ బాబు పరీక్ష నిర్వహణకు సంబంధించిన పనుల గురించి సమావేశంలో అధికారులకువివరించారు.అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారు 5326 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని,ఉదయం 10 గంటల నుండి అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సెల్



ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవని డిఆర్ఓ స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రంలోని ఇన్విజియేటర్లలకు కూడా సెల్ ఫోన్ల వాడకం పూర్తిగా నిషేధమని దీనికై ప్రత్యేకంగా పరీక్షా కేంద్రంలో ఒక కౌంటర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు.ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం కూడా ఆలస్యమైనా విద్యార్థులు పరీక్షకు అనుమతించబడరని పరీక్షకు హాజరయ్యేవారు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తు సామాగ్రిని తీసుకొని రావద్దని కేవలం పెన్ను, హెచ్ బి పెన్సిల్, ఎరేజర్ వెంట తీసుకొని రావాల్సిటుందన్నారు.30వ తేదీన ఉదయం ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా ఆయా పోలీస్ స్టేషన్ల లో భద్రపరిచిన ప్రశ్న పత్రాలను పోలీస్ శాఖ సహకారాలతో ఆయా సెంటర్లకు రూట్ ఆఫీసర్లు తరలించాలని ఆదేశించారు. పరీక్ష వ్రాసే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేసే విధంగా లేబర్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోస్తు పటిష్టంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే పోలీసు ఎస్కార్ట్ చర్యలు, పరీక్షలు జరిగే కేంద్రాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల కు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు తప్పనిసరిగా పరీక్ష వ్రాసే సమయంలో ఆయా సెంటర్లలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆయా సెంటర్ల వద్ద ఏర్పాటు చేసి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో త్రాగునీటి వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఫైరోజా బేగం,కదిరి పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమ,హిందూపురం ప్రిన్సిపల్ హరీష్,అసిస్టెంట్ కోఆర్డినేటర్ బాలస్వామి, ఆర్టీసీ డిఎం ఇనాయతుల్లా, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్, హిందూపురం తహశిల్దార్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం నశించాలి - మానవత్వం వర్ధిల్లాలి



**చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో**

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్26

హల్గాములో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, ఉగ్రవాదం నశించాలి - మానవత్వం వర్ధిల్లాలని అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు ప్లకాడ్స్ ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటనలొ అమాయక పర్యాటకులు 26 మంది ప్రాణాలు కోల్పోవడం మనస్సు కలిసి వేసిందని, ఇది కేవలం వ్యక్తులపై దాడి కాదని, యావత్తు భారత ప్రజాస్వామ్య విలువలపై దాడిగా భావిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా భారత ప్రభుత్వం, ప్రజలు శాంతి ఐక్యముతో కృషి చేయాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కే.నరేంద్ర కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, మదన్మోహన్ డాక్టర్ డి .దేవానందం, శ్రీనివాసరావు, డాక్టర్.అంజాద్ అలీ, డాక్టర్.జి శ్రీనివాస్, డాక్టర్ బి సరస్వతి, డాక్టర్ బి లవకుశ, డాక్టర్ ఏ సంతోష్, టి. గోపి, నాన్ టీచింగ్ ఆదినారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయపేట నియోజకవర్గానికి ఇన్చార్జి ని నియమించాలి.



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 26 ,ఒంటిమిట్ట

:రాజంపేట నియోజవర్గానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిని ప్రకటించాలని కొత్తమాలయంలోని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు శనివారం కొత్త మాధవరంలో మాజీ ఎంపీటీసీ, ఒంటిమిట్ట మండల బీసీ నాయకుడు నామాల వెంకటయ్య ఆహ్వానం మేరకు వారి పార్టీ ఆఫీస్ లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీఆర్ అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుతం రాజంపేటలో నెలకొన్న గందరగోళ పరిస్థితులు, ఇంచార్జి లేకపోవటం, అధికారులు పలకక పోవడం, టీడీపీలోకి వచ్చిన వైసీపీ నాయకుల పెత్తనం తదితర విషయాల గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న చాలామంది నాయకులు తమతమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.అధికారం వచ్చి సంవత్సరం కావస్తున్నా రాజంపేటకు ఇంచార్జి లేకపోవటం, అధికారం ఉన్నా పెద్దగా ఉపయోగం లేదని, కార్యకర్తలు తీవ్ర నిరాశలో ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. ఓడిపోయిన వ్యక్తికి ఇంచార్జి ఇవ్వడం ఆనవాయితీ అని, ఆలా ఇవ్వని పక్షంలో గత ఐదు సంవత్సరాలు కష్టపడిన బీసీఆర్ కు ఇంచార్జి ఇస్తే అందరికి న్యాయం జరుగుతుందని ముక్తకంఠంతో చెప్పారు.రాబోయే స్థానికసంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వైసీపీని ఎదుర్కోవాలంటే బలమైన నాయకుడు ఇంచార్జి గా ఉండాలన్నారు.ఈ ఆత్మీయ సమావేశంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,బీసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన పేదింటి దళిత బిడ్డకు ఘన సన్మానం చేసిన భాజపా జిల్లా నాయకులు: జయరామ్

ఎన్ పి కుంట,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 26:- నంబుల పూలకుంట మండలం ఎదురుదోన గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన టువంటి దళిత తేజం పదవ తరగతి ఫలితాలలో 587 మార్కులు సాధించిన విద్యార్థి వరుణ్ ఆదిత్య కుమార్ ను బారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు వారి నివాసానికి వెళ్లి గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించిన అనంతరం వారు మాట్లాడుతూ సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఇంత మంచి ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు.వరుణ్ కుమార్ చిన్న వయసులో ఉన్నప్పుడు తండ్రి మరణించడం వల్ల వారి అమ్మ ,తాత,అవ్వ,దిన కూలీలుగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,ఐదవ తరగతిలో ఏపీ డబ్ల్యు ఆర్ఎస్ కాళ సముద్రం పాఠశాలలో సీటు రావడంతో అక్కడే చదువుకున్నాడన్నారు.తల్లిదండ్రుల నమ్మకాన్ని మరియు పాఠశాల యాజమాన్య నమ్మకాలని నిలబెట్టి ఇంత మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి సన్మానించడం తనకు ఎంతో ఆనందంగా



ఉందన్నారు.ఇంత మంచి ఉత్తీర్ణత సాధించటానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు,తోడ్పాటును అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ,ఇలాగే భవిష్యత్తులో కూడా మున్ముందు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి పుట్టిన ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలియ జేయజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప, ఓబులేసు, శ్రీనివాసులు, ఆదినారాయణ, హరి,రామాంజి, కిష్టప్ప, నారాయణ, లక్ష్మన్న,తది తరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించ వలసింది గా వినతి పత్రం.



పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 26.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని ఎమ్మార్వో ఆఫీసులో గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా ఎమ్మార్వో బి. కిరణ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేల్ అమలు చేయవలసిందిగా, అర్హులైన వారికి వీఆర్వోలు గా ప్రమోషన్ ఇవ్వవలసిందిగా, నా మినీ గా పని చేస్తున్న వారినీ వీఆర్ఏలగా నియమించాలి , ప్రమోషన్ కోటాను 20% నుండి 70 % పెంచాలి, అక్రమ డ్యూటీలను రద్దు చేయవలసిందిగా ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం అందజేసిన వారు గ్రామ రెవెన్యూ సహాయకులు శ్రీనివాసరావు, రామారావు, ఆనంద్ రాజు, మాచర్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ లో మంత్రి గొట్టిపాటి రవి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి మరియు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 26.

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ శుక్రవారం వినుకొండలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక శివయ్య స్తూపం వద్దకు చేరుకొని మానవహారం ఏర్పడి నిరసన తెలిపారు. ఈ దాడిలో 28 మంది పర్యాటకులు మరణించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. శాంతియుత పర్యాటకులపై జరిగిన ఈ దాడిని



అందరూ ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున్ రావు జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ మార్గదర్శి శ్రీ సొంగా రోషన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపిన దళిత నాయకులు



జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 26

లింగపాలెం మండల టీడీపీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి సారధ్యంలో నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను అధ్యక్షతన చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విదేశీ పర్యటన లండన్ నుంచి చింతలపూడి నియోజకవర్గానికి విచ్చేసిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ కలసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించిన రైతు అధ్యక్షులు బొల్లిన పుల్లారావు,ప్రసాద్,మండల అధ్యక్షులు నందీపాము నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజరత్నం,టౌన్ ఉపాధ్యక్షులు పొదిల రాయప్ప,పొదిల సౌరి, బుల్లా రవి కుమార్, విస్సంపల్లి సురేష్,పంతం ప్రసాద్,పొదిల జేమ్స్,గాలంకి కుటుంబరావు,పచ్చిగోళ్ల పండు డోల జోజి చింతలపూడి సరయ్య,నియోజకవర్గ కూటమి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉర్సా బోగస్ ఐటి కంపెనీకి కేటాయించిన భూములను తక్షణమే

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం**

జనసముద్రం న్యూస్ ,జగదంబ జంక్షన్,ఏప్రిల్26

విశాఖలో 250కోట్లు విలువ కలిగిన 60ఎకరాల భూమిని ఉర్సా ఐటి కంపెనీకు ధారాదత్తం చేయడాన్ని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం తీవ్రంగా ఖండిరచారు. ఇది బోగస్ కంపెనీ. తక్షణమే కేటాయించిన ఈ భూమిని వెనుక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి జగదాంబ వద్ద సిపిఎం జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసారు. లోకనాధం మాట్లాడుతూ ఐటి ఉద్యోగాలు కల్పన పేరుతో విశాఖలో ఉన్న అత్యంత విలువైన కొండల్ని, ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఐటి సంస్థలకు టిడిపి కూటమి ప్రభుత్వం కట్టబెడుతుంది. గత పదిహేనేళ్ళుగా ఐటి ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు చూపించి భూములను కాజేస్తున్నారన్నారు. విశాఖపట్నం హిల్ నెంబర్ 3లో మూడున్నర ఎకరాలు, కాపులుప్పాడలో యాభైఆరున్నర ఎకరాలు భూమిని ఐటి కంపెనీలకు కేటాయించింది. ఉద్యోగాలు కల్పించని కంపెనీలకు, రిజిస్ట్రేషన్‌లేని కంపెనీలను ఆఘమేఘాలమీద రెండునెలలు క్రితమే రిజిస్ట్రేషన్ అయిన ఉర్సా కంపెనీకి కారుచౌకగా భూములను ధారదత్తం చేయడమంటే భూములను కాజేయడమేనని విమర్శించారు. ఈ ప్రాంతంలో ఎకరా 4కోట్లు విలువ ఉంది. సుమారు 250 కోట్ల వరకు ప్రజల ఆస్తులను



ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు కట్టబెడుతున్నారు. అర్హత లేని ఈ ఉర్సా కంపెనీలకు కేటాయించిన భూములను తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఋషికొండ భూములను టిసిఎస్ కంపెనీకి ఎకరం 99 పైసలకు కట్టబెట్టింది. కోట్ల రూపాయలు విలువ కలిగిన భూములను కారుచౌకగా ఎందుకు కట్టబెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కంపెనీలతో చేసుకున్న ఎంఓయులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత లూలూకంపెనీకి, అధానీ డేటా సెంటర్ వంటి వాటికి కారుచౌకగా ప్రభుత్వ స్థలాలను అప్పగిస్తున్నది. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. ప్రభుత్వాలు ఉద్యోగాల కల్పన పేరుతో బోగస్ ఐటి కంపెనీలకు భూముల కట్టబెడుతుంటే సిపిఎం చూస్తూ ఊరుకోదు. గతంలో బ్రాండిక్స్ కంపెనీలకు ఎకరం రూపాయి చొప్పున వెయ్యి ఎకారాల భూమి 99 ఏళ్ళుకు ఇచ్చారు. 60వేల ఉద్యోగాలు కల్పిస్తామని ఎంఓయు చేసుకుంది. నేటికీ 22వేలమందికి మాత్రమే ఉపాధి పొందారు. రాయితీలు పొందిన బ్రాండిక్స్ నేడు అధిష్టానా కంపెనీ క్రింద పేరు మార్చుకుంది.జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి ముసుగులో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నగరం నడిబొడ్డులో విప్రో, సత్యం (టెక్ మహింద్ర) వంటి అనేక ఐటి కంపెనీలను భూములిచ్చినా ఉద్యోగాలు కల్పన మాత్రం నామమాత్రంగానే ఉందన్నారు. అనేక పెట్టుబడిదారుల సదస్సులు పెట్టి భూమి, నీరు, విద్యుత్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు పొంది కంపెనీల పేరుతో ఇప్పటి వరకు ఎంత భూమి ఐటి కంపెనీలకు కట్టబెట్టారు. ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**బస్సు బోల్తా పడి సుమారు 8 మందికి గాయాలైన వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్**

**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 26, నర్సరావుపేట రూరల్**

శనివారం తెల్లవారుజామున 5:45 గంటల సమయంలో ఏపీ 39 టిబి 6066 అను నెంబర్ గల శ్రీ లక్ష్మీ గాయత్రి ట్రావెల్స్ నాన్ ఏసీ బస్సు 40 మంది ప్రయాణికులతో హైదరాబాదు నుండి చీరాల కు వెళుతూ ఉండగా, మార్గం మధ్యలో నకరికల్లు మండలం, శాంతినగర్ గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా చేరుకునేసరికి, బస్సు డ్రైవర్ సైడ్ అడ్జస్మెంట్ సరిగ్గా చూసుకోకుండా బస్ ని అతివేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న వెహికల్ ని గుద్ది, ఒక్కసారిగా బస్సు ని కుడివైపుకి తిప్పడంతో బస్సు



రోడ్డు పక్కన ఉన్న మార్జిన్ లో ఒక ప్రక్కకు పడిపోవడం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే పోలీసు వారికి సమాచారం అందించగా అక్కడకు చేరుకున్న చుట్టుపక్కల వారు,పోలీసులు బస్సు లోపల వారందరినీ బయటకు తీశారు. సుమారు 7 గురికి గాయలవ్వగా వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో హాస్పిటల్ కి తీసుకు వెళ్లడం జరిగింది. సుమారు 27 సం.ల ఒక ఆడ మనిషి బస్ లోపల కింది భాగంలో ఇరుక్కుని పోగా, నకరికల్లు మరియు నరసరావుపేట నుండి వచ్చిన పోలీస్ ఆఫీసర్లు ఎస్పీ ఆధ్వర్యంలో క్రేన్లు, జెసిబి సాయంతో బస్సును పైకి లేపి ఆడ మనిషిని బయటికి తీసి అంబులెన్స్ లో ఆస్పత్రికి పంపించారు. ఈ ప్రమాదంలో సుమారు 8 మందిని గాయాలతో హాస్పిటల్ నందు చేర్పించినారు. బస్సులో ప్రయాణిస్తున్న వారెవ్వరికీ ఎటువంటి ప్రాణాపాయం లేదు. ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ లోపల క్షతగాత్రులను రక్షించి హాస్పిటల్ కు పంపినందుకు గాను ఎస్పీ స్థానికులు, పోలీసులు మరియు సమాచారం అందించిన మీడియా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఈ సంఘటన జరిగిన తరువాత హుటా హుటిన శ్రీ పల్నాడు జిల్లా ఎస్పీ తో పాటు నరసరావుపేట డిఎస్పీ కె.నాగేశ్వరరావు , నరసరావుపేట రూరల్ సీఐ పి. రామకృష్ణ , నరసరావుపేట రూరల్ ఎస్సై కిషోర్ , నకిరెకల్లు ఎస్సై సిహెచ్. సురేష్ బాబు మరియు పోలీస్ సిబ్బంది వెళ్లి సహాయ సహకారాలు అందించారు.

## లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో చల్లటి నీటి చలివేంద్రం ప్రారంభం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26**

లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో అక్కడికి వచ్చే ప్రజల సౌకర్యార్థం వారి దాహర్తి తీర్చడానికి తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య ఆధ్వర్యంలో చల్లటి నీటి క్యాన్లలో చలివేంద్రాన్ని ఎస్ఐ రవీంద్ర బాబు తో కలిసి ప్రారంభించారు ఎస్సై రవీంద్ర బాబు మాట్లాడుతూ వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండడం కారణంగా మీరు ఎంత తాగినా మళ్ళీ మళ్ళీ తాగాలనిపిస్తూ ఉంటుంది కాబట్టి పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చే కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశాడు ఇలాంటి మంచి పనులు చేస్తున్న తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరైన అభినందించాడు ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రబాబు కొలిమి పకీరయ్య పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఒకేషనల్ ఇంజనీరింగ్ సర్టిఫికెట్లు అందజేసిన కొరటా



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 26, గురజాలబీ**

పల్నాడు జిల్లా గురజాల లోని ఏపీ ఇంజనీరింగ్ ఒకేషనల్ టీచర్ కొరటా భాస్కర్ రాజు (ఆటో మొబైల్ ఇంజనీరింగ్ విభాగం) శనివారం ఈ సంవత్సరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## బాధ్యతాయుతంగా పింఛను పంపిణీ చేయండి



**గ్రామ & వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 26.**

ప్రతి నెలా ఒకటో తేదీన నిర్వహించే పింఛను పంపిణీ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు గ్రామ&వార్డు సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని జాషువా సమావేశ మందిరంలో పింఛను పంపిణీ ఫీడ్ బ్యాక్ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పింఛను పంపిణీ కార్యక్రమంపై నేరుగా లబ్ధిదారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. పింఛను దారులతో ప్రవర్తించే విధానం, పింఛను పంపిణీలో అక్రమాలు, ఇంటి వద్దే పంపిణీ వంటి అంశాలపై ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తున్నామన్నారు. పదే పదే నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అందిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. జీవిత భాగస్వామి పింఛను బదిలీ కోసం అందిన 3900 వరకూ దరఖాస్తులను రేపట్లోగా ఆమోదించాలన్నారు. ఆధార్ లేని శిశువుల సర్వే, సిటిజెన్ ఈకేవైసీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, డీఎల్డీవో గబ్రు నాయక్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీతా రాముల కళ్యాణం సకల శుభములుకు సోపానం. కమనీయం...

**సీతా రాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26**



శనివారం రోజు రాయచోటి పట్టణం రామాపురంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి శ్రీ కోదండరామాలయం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు..ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ సీతారాముల కరుణా కటాక్షాలుతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు గారికి పూలమాల వేసి కండువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగడిసాయి, పెరికల రెడ్డన్న,పురం రెడ్డయ్య, ఆంజనేయులు, ఎర్ర శివ,చిట్టి శివ, శ్రీనివాసులు,లాయర్ సతీష్ రెడ్డి , బడిశెట్టి రవి, వాకా వాసు, మన్నేరు

## కాశ్మీర్ హత్యాకాండ పై రాయచోటిలో న్యాయవాదుల నిరసన ర్యాలీ

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26**




రాయచోటి 26 ఏప్రిల్ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దారుణ హత్యకాండకు నిరసనగా రాయచోటి బార్ సోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాయచోటి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఉదయం 10:30 గంటలకు రాయచోటి కోర్టు నుండి న్యాయవాదులు,ప్రజా ప్రజాసంఘాలు, న్యాయవాద గుమస్తాలు కలిసి రాయచోటి ఎమ్మార్వో కార్యాలయం పాత బస్టాండు, నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయుల ఐక్యతను చాటాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సామాన్యులు ఉగ్రవాదుల తూటాలకు బలికాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష, భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, రజక సంఘం నాయకులు, రమేష్,శ్రీనివాసులు, రమణ, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు రమణ, న్యాయవాదులు టీవీ రమణ హ్యూమయున్ భాష, రాజకుమారి చంద్రిక,వరలక్ష్మి, కుశనుమ,నాగాముని, ఖాదర్బాషా, జనార్దన్ రెడ్డి, నిరంజన్, చిన్నయ్య, వీరభద్ర,రామాంజనేయులు, సయ్యద్ బాషా, అజంతుల్లా, గంప సుబ్బరాయుడు, వెంకటరమణమూర్తి, దేవేందర్ రెడ్డి, శివకుమార్, కేఈటివి రమణ, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు సుబ్బరామయ్య, రాజా,రామకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# వీరాపురం- వెంకటాపురం చెరువులలో

**సైబీరియా (ఎర్ర మూతి కొంగలను) నివాస ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**చిలమత్తూరు,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 26:-**



వీరాపురం మంచి పర్యటక కేంద్రంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం చిలమత్తూరు మండలంలోని వీరాపురం- వెంకటాపురం చెరువులలో సైబీరియా (ఎర్ర మూతి కొంగలను) నివాస ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవేల కిలోమీటర్ల దూరంలోని సైబీరియా ప్రాంతం నుంచి వచ్చి వీరాపురం మరియు వెంకటాపురం గ్రామాలలో జనవరి నుంచి ఆగస్టు నెల వరకు ఆవాసాన్ని ఏర్పరచుకొని పిల్లలను పొదిగి తిరిగి వెళ్లే ఎర్ర కాళ్ళ కొంగలు లేదా పెయింటెడ్ స్టార్క్ పక్షులకు తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాలలో ఈ పక్షుల కేంద్రంగా పర్యాటక అభివృద్ధికి తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఎర్ర కాళ్ళ కొంగలకు తగిన ఆవాసాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా మొక్కల పెంపకాన్ని చేపట్టడంతో పాటు వీరాపురం/ వెంకటాపురం చెరువులలో నీటిని నిల్వ పెంచే చర్యలు,పూడికతీత తదితర పనులను చేపట్టాలి అలాగే పర్యాటకులకు వసతి సదుపాయాలను,పక్షులను చూడడానికి వాచ్ టవర్లను కూడా ఏర్పాటు చేయాలి ఇంకనూ, పెయింటెడ్ స్టార్స్ పక్షులను సంరక్షించడంలో భాగంగా వీరాపురం/ వెంకటాపురం చెరువును చిత్తడి నేలగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ అటవీ క్షేత్రాధికారి జె.శ్రీనివాసులు రెడ్డి మరియు వారి సిబ్బంది, చిలమత్తూరు మండల తహశిల్దారు మరియు వారి సిబ్బంది,వీరాపురం సర్పంచ్ శ్రీ లక్ష్మీపతి రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భం గా పశు సంవరద్ధాక శాఖ నుండి బెస్ట్ ఎంప్లాయ్ గా ఎస్ కే ఫరీద్ ఇవ్వటం జరిగింది

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది ఏప్రిల్- 26**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ప్రాంతీయ పశు వైద్య శాఖ, జీలిగుమిలి మండలానికి పశు సంవర్ధక శాఖ నుండి ఉత్తమ సేవలకు గాను ఎస్ కే.ఫరీద్ కి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ ను ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమం లో సహాయ సంచాలకులు, డివిజినల్ ఆఫీసర్ డీర్.ఎం సాయి బుచారావు మరియు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...




## ఆన్లైన్ సైన్స్ ఎక్స్పెరిమెంట్ కాంపిటీషన్లో ద్వితీయ స్థానం సాధించిన పాశం చరితశ్రీ



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 26, మాచర్లబీ**

జన విజ్ఞాన వేదిక ( ఆంధ్ర ప్రదేశ్ ) వారిచే నిర్వహించబడిన ఆన్లైన్ సైన్స్ ఎక్స్పెరిమెంట్ కాంపిటీషన్లో పల్నాడు జిల్లా స్థాయిలో పాశం చరితశ్రీ ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు కిడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే వి ఎన్ ఆర్ కె శాస్త్రి మరియు పవన్ ప్రశంసా పత్రం అందజేశారు. వీరిలో పాశం నాగరాజు కూడా ఉన్నారు .

## ఆర్టీసీ బస్సు, బోలేరో డికొని 14,మందికి గాయాలు



**గాయపడిన వారిని రాయచోటి, తిరుపతి,కడప రిమ్స్ కు తరలింపు**

**ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రామాపురం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26:-**

రామాపురం మండలం, గంగనేరు సమీపంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు, బొలెరో ఢీకొని 14, మందికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన వారిని వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు ఫోన్ చేసి తెలిపారు. గాయపడిన వారిలో 8 మంది పురుషులు, నలుగురు మహిళలు, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఇందులో తీవ్ర గాయాలయిన ఐదు మందిని తిరుపతి మరియు కడప రిమ్స్ కు తరలించడం జరిగింది.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు వెళ్లడం జరిగింది.అన్నమయ్య జిల్లా, రామాపురం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనను వెంటనే తెలుసుకున్న మంత్రివర్యులు, రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆర్టీసీ అధికారులకు, వైద్యులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీంతో అధికారులు సహాయక చర్య వేగవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26:-**

రామాపురం మండలం, బండపల్లి సమీపంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు, బొలెరో ఢీకొని 14, మందికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన వారిని వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను శనివారం ఉదయం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 27,ఏప్రిల్,2025

## రూ 35000 కనీస వేతనం డిమాండ్ చేస్తూ ఏఐటియుసి జాతీయ పోరాటం ప్రారంభం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 26, నర్సరావుపేట: 2024 నవంబర్ 7, 8 తేదీల లో బెంగళూరులో కనీస వేత నాల సమస్యపై వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఏఐటియుసి నిర్వహించింది.

నిత్యం పెరుగుతున్న ధరలు, నలుగురు సభ్యులు గల కుటుంబ అవసరాలు, కార్మికులకు గౌరవప్రద మైనజీవితం, తదితర విష అంశాలన్నిటినీ పరిగణన లోకి తీసుకుని, కనీస వేత నం రూ 35000 ఉండాల ని బెంగళూరులో జరిగిన వర్క్ షాప్ నిర్ణయించింది.




ౡ2025 ఫిబ్రవరి 12వ తేదీ గోవాలో జరిగిన ఏఐటియుసి వర్కింగ్ కమిటీ కనీస వేతనా ల సమస్యపై తీవ్రంగా చర్చిం చింది. సుదీర్ఘ చర్చల అనం తరం, బెంగళూరు వర్క్ షాప్ సిఫారసుచేసిన విధంగా, నెల కు రూ 35000 కనీస వేతన డిమాండ్ కు ఆమోదముద్ర వేసింది.

ౡ2025 మే 5వ తేదీన " కనీస వేతనాలపై జాతీయకోర్కెల దినం నిర్వహించాలని ఏఐటీయూసీ గోవా వర్కింగ్ కమిటీ పిలుపునిచ్చింది.

ౡమే 5వ తేదీ కారల్ మార్క్స్ జయంతి కూడా కావడంతో, ఏఐటీయూసీ యొక్క ఈ పిలుపుకు ప్రత్యేక ప్రాముఖ్య త ఏర్పడింది.

ౡమే 5వతేదీ జాతీయ కోర్కెల దినం ఉద్యమానికి కనీస వేత నాల పరిధిలోకి వచ్చే కార్మికు లు ఉద్యోగులు అందరినీసమీ కరించాలి. కాంట్రాక్టు, ఔట్సో ర్సింగ్ తదితర పద్ధతులపై పని చేస్తున్న కార్మికులందరినీ సమీకరించాలి.

ౡకనీస వేతనం రూ 35000 డిమాండ్ చేస్తే, త్వరలో ప్రక టించనున్న 8వ పి ఆర్ సి ద్వారా ఎంతో కొంత మెరుగు దల సాధించగలం. గతంలో కూడా ఎప్పుడూ అదే జరిగింది.

ౡడిమాండ్స్ లో, రూ 35000 కనీస వేతనంతో పాటు, రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును తక్షణమే నియమిం చాలని, సంవత్సరాల తర బడి బకాయిపడి ఉన్న వేత నాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా, ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్స్ నుకూడా కలపాలి.

ౡకార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతం గావించి, ప్రతి నెలా క్రమం తప్పకుండా, నిర్ణీత తేదీనే, వేతనాల బట్వాడాకు భరోసా కల్పించాలి.

ౡవేతనాలకు సంబంధించి, స్థానిక స్థాయిలో, ఇంకా ఏమై నా డిమాండ్స్ ఉంటే వాటిని కూడా కలపవచ్చు.

ౡమే 5వ తేదీన కనీస వేత నాల కిందకు వచ్చే కార్మికుల ను వేలాది మందిని సమీకరి ద్దాం. ఎంతో కొంత మెరుగుద లను సాధిద్దాం అని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి అన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**- కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలి.**
**- అమరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన సిపిఐ.**







జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26: డిండి :-
కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యం కారణంగానే కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసారని,కేంద్రం ప్రభుత్వం నష్టనివారణ చర్యలకై,పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు.

శనివారం నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై కొవ్వొత్తులతో ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఉగ్రదాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కనకాచారి మాట్లాడుతూ చనిపోయిన వారికీ కోటి రూపాయలు,గాయపడిన పౌరులకు25లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు.కాశ్మీర్లో పర్యాటకులను కిరాతకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులనుగుర్తించిఅంతమొందించాలని,ఉగ్రదా డికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరి చేయాలని,వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్య అని,ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉదేశ్యమని, ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్రంప్రభుత్వం విఫలం చెందిందని ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న పౌరులంతా

ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని కనకాచారి పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం సాకులుచెప్పి తప్పించుకొనే ప్రయత్నం చేయకుండా పాకిస్తాన్ కీ తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ ఘటనలో గాయలైన వారికీ కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్యం అందించాలని డిమాండ్ చేసారు.దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు ముక్తఖంటంతో ఈ చర్యను వ్యతిరేకిస్తూ మద్దతు పలుకుతున్నాయని అన్నారు. మృతి చెందిన భారత పౌరుల కుటుంబాలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )డిండి మండల సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని,సంతాపం వ్యక్తం చేశారు.మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం దీటుగా పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె సైలేష్,కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు,ఎలిమినేటి హుస్సేన్, నాయకులు వంకేశ్వరం చక్రి, నూతనగంటి హనుమంత్,బూసిపాక లింగమయ్య, జవహర్ లాల్,సూరిగి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి ఘనంగా వీడ్కోలు

**- పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**
**- సీనియర్ సివిల్ జడ్జి శాలిని శాకెల్లి**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26
మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా మూడున్నర సంవత్సరాల పాటు పనిచేసి మేడ్చల్ మల్కాజిగిరికి బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి న్యాయశాఖ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, తిరుపతి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ జిల్లాలోని మరో రెండు కోర్టులకు ఏకకాలంలో అదనపు బాధ్యతలు నిర్వహించి రెగ్యులర్ కోర్టులోనే కాకా లోక్ ఆదాలత్ లో కూడా వేలాది కేసులను పరిష్కరించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని, తనదగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగి అభిమానాన్ని చూరగొన్నాడని ఇదే స్ఫూర్తిని కొనసాగించి తను వెళ్లే కోర్టులో కూడా ఎక్కువ కేసులను పరిష్కరించి న్యాయశాఖకు మంచి పేరు తేవాలని వారికి వారి కుటుంబసభ్యులకు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జడ్జి తిరుపతి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్జికి, సీనియర్ సివిల్ జడ్జికి కృతజ్ఞతలు, సహాకరించిన న్యాయశాఖ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ శాలిని సాకెల్లి,జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, సీనియర్ సూపరిండెంట్లు శైలజ, మూర్తి, సంతోష్ కుమార్, సూపరిండెంట్లు డోలి అనిల్, వెంకన్న, అమరేందర్, పూస శ్రీనివాస్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్ మరియు వారి కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహ్మద్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో రాత్రి బస చేసిన గురుకుల కార్యదర్శి అలగు వర్షిణి, ఐఏఎస్





కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర గురుకులాల టిజిఎస్ డబ్ల్యూఆర్ ఐఈఎస్ కార్యదర్శి హైదరాబాద్, అలగు వర్షిణి ఐఏఎస్ గారు తేదీ 25 ఏప్రిల్ 2025 నాడు రాత్రి బసలో భాగంగా రుక్మాపూర్ గురుకుల సైనిక్ స్కూల్ ను సందర్శించి సాయంత్రం బస సమయంలో ఆమె అన్ని కార్యకలాపాలను నిశితంగా పరిశీలించారు. తరువాత రోజున తేది 26 నాడు ఉదయం 05:30 గంటల నుండి విద్యార్థులకు ప్రారంభమైన 36 కోర్సుల్లో డ్రిల్, శారీరక శిక్షణ, ట్రెక్కింగ్ వంటి ఉదయం నిర్వహించే కార్యకలాపాలలో ఆమె చురుకుగా పాల్గొన్నారు, బాక్సింగ్ వ్యాయామాలు మరియు పోటీలలో స్వయంగా పాల్గొనడంతో పాటు రెజ్లింగ్ పోటీలను సైతం చూస్తూ.. అక్కడ ఆమె టీనేజ్ బాక్సర్ లాగా తను క్రీడాలో పాల్గొన్న కార్యదర్శి గారు క్యాడెట్లతో సంభాషించారు. రాబోయే ఎన్డిఎ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంలో వారి ఉత్తమ ప్రయత్నాలను ప్రోత్సహించారు. జెఈఈ ఫలితాల్లో అత్యుత్తమ పనితీరు, ఎన్డీఏ రాత పరీక్షలో అర్హత సాధించడంపై, ఎన్డీఏ పూణేలో ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్గా శిక్షణ పొందుతున్న క్యాడెట్ రాముడుగు సిద్ధార్థ ద్వారా ఎస్ఎస్బి లో ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేసారు. అలాగే అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలలో సైనిక్ స్కూల్ రుక్మాపూర్ నుండి గరిష్టంగా 22 మంది క్యాడెట్లు మా సొసైటీలోని అన్ని పాఠశాలల నుండి (169) ఉచిత సీట్లు సాధించారు. కార్యదర్శి గారు డైనింగ్ హాల్లో క్యాడెట్లతో అల్పాహారం కూడా తిన్నారు. రాబోయే అన్ని పోటీ పరీక్షలలో రాణించాలనే వాగ్దానంతో సానుకూల సిఫార్సులతో ముందుకు రావాలని వారిని ప్రోత్సహించారు. ఎల్లప్పుడూ బ్యాకప్ మరియు ఆకస్మిక ప్రణాళికతో ప్రత్యామ్నాయ ఎంపికను కలిగి ఉండవలసిన అవసరాన్ని కార్యదర్శి నొక్కి చెప్పారు. పారామిలిటరీ దళాలు, సివిల్ సర్వీసెస్, కస్టమ్స్, రెవెన్యూ మొదలైన వాటికి సిద్ధపడటం వంటి ఎన్డీఏ రాత పరీక్షలో విజయం సాధించలేని క్యాడెట్లకు అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయని, ఎన్డీఏ ఎస్ఎస్బి లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు యూపీపీఎస్సి, స్టాఫ్ సెలెక్షన్, బ్యాంకింగ్, ఐటి, ఇంజనీరింగ్ విభాగాల ద్వారా అందుబాటులో ఉన్న అనేక ఇతర ప్రభుత్వ సేవలలో దృష్టి సారించాలని కార్యదర్శి క్యాడెట్లను కోరారు. అన్ని కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు నిర్వహణపై కార్యదర్శి కూడా దృష్టి సారించారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్ను ప్రత్యేక సంస్థగా అభివృద్ధి చేయడానికి అనేక ముఖ్యమైన అవసరాలు మరియు అభ్యర్థనలను కార్యదర్శి అంగీకరించారు, కొంత మంది తల్లిదండ్రులను కూడా కలుసుకుని వారి అభ్యర్థనలను ఓపికగా వినడం జరిగింది. కార్యదర్శి సందర్శన క్యాడెట్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు పరిపాలన సంస్థకు మరిన్ని పురస్కారాలను తీసుకురావడంలో మరియు పోటీ పరీక్షలలో రాణించడంలో పెద్ద ప్రోత్సాహాన్ని ఇచ్చింది. కార్యదర్శి వెంట జోనల్ అధికారి ఎం. భీమయ్య, హెడ్ ఆఫీస్ సిబ్బంది శర్మ, కిశోర్, పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి.రావ్, ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, ఆర్మీ సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది ఉన్నారు

## కార్మిక వర్గాన్ని బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కారు తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలని తీవ్రతరం చేద్దాం!

### 139వ "మే డే" ను జయప్రదం చేయండి.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26
మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య భవనం ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో భారత కార్మిక సంఘాల సమస్య (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో 139 వ మేడే వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.

సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ లు మాట్లాడుతూ ... బిజెపి ఆర్ఎస్ఎస్ సర్కార్ కార్మిక వర్గం తో పాటు వివిధ రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పైగా తమ న్యాయమైన సమస్యల పై పోరాడే ప్రజల్ని, కార్మికుల్ని, రైతుల ను అణిచివేతకు గురిచేస్తుందని ప్రశ్నించే గొంతుల పై హిందుత్వ మతోన్మాద సర్ సర్కార్ ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందన్నారు.

ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు.

కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా కుదించి కార్మికులను బడ పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కొ్ట్రలకు ఒడిగట్టిందన్నారు.

ఈ 139వ మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ కోడ్లు రద్దుచేసి గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడి ని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం 139 మే డే ప్రత్యేకంగా ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26.000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎండి జబ్బర్ కోశాధికారి కామ్రేడ్ తేలబోయిన లక్ష్మయ్య ఐఎఫ్టియు నాయకులు సురేష్ లింగన్న రామ్మూర్తి ఉప్పలయ్య శ్రీను వీరభద్రం గుర్రాల శ్రీను వెంకన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొన్న కాశ్మీర్ లోని పెహల్ గాం లో జరిగిన ఉగ్రదాడిలో చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహబూబాబాద్ ముస్లింలు.

### ఉగ్రవాదానికి కుల మతాలు ఉండవన్న ముఫ్తీ అలంగీర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26
మహబూబాబాద్ లోని మునిసిపాలిటి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఉమర్ ఫారుఖీ మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరంకాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన హిందూ, క్రిస్టియన్, ముస్లిం సోదరుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని మహబూబాబాద్ ముస్లింలు తెలియజేస్తూ ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ముఫ్తీ అలంగీర్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి కులము, మతం అంటూ ఉండదని, హింసకాండే దానికి ప్రధానమని, కాశ్మీర్లో చనిపోయిన వాళ్లు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కాదని, మానవులని మానవత్వం"ఉన్న వాళ్ళందరూ ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి" అన్నారు. దేశంలోని ముస్లింలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పనిచేయాలని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని అడ్డుకోవాలని, శాంతితో, సహనంతో మెలగాలని దేశ ముస్లిం లందరికీ పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్, ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, జాకీర్, ఖాన్ ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ సత్తార్, నిజాం, హకీమ్, అబ్దుల్ రహీం, మఖ్బూల్,బదర్,సలీం,సాజిద్, జావీద్, నజీర్,అలీం, ఆర్టిస్ట్ బాబా, ఆబిద్, కలీం,పాషా, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం పట్టణ కేంద్రంలో స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఏప్రిల్26
జన్నారం లో స్వరాజ్యా సంస్థ అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంబించారు.

గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంకు సౌజన్యంతో గ్రామ స్వరాజ్య సంస్థ అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని పోనకల్ జన్నారం లో శుక్రవారం రోజున ప్రారంభించినట్లు జన్నారం మండల వాలంటీర్ ట్రైనర్. శ్రీ రామోజు దేవి శ్రీ. తెలిపారు. జన్నారం లోని ఐకేపీ సెంటర్. (వెలుగు ఆఫీస్) లో జిల్లా కో ఆర్డినేటర్ సంధ్యారాణి ఆదేశాలతో ఎం.ఎస్.అకౌంటెంట్ సంధ్య చేతుల మీదుగా ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు జన్నారం మండలంలోని ప్రతి గ్రామంలో నెలకు ఒక గ్రామాన్ని ఎంచుకుని 30 మంది మహిళలను ఒక బ్యాచ్ గా ఏర్పాటుచేసి నెల రోజులు ఉచిత ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. జన్నారం మండలం లో మహిళా సంఘాల ద్వారా ట్రైనింగ్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, ఏ.పి.ఎం. బుచ్చన్న. ఎం. ఎస్. సి. సి సునీత. జన్నారం డివిజన్ కు చెందిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ ఈడి ని కలిసిన కార్మిక సంఘం నాయకులు



జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 26:
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి చెన్నకేశవుల చిరంజీవిని శనివారం రోజున ఐ ఎన్ టి యు సి కాంట్రాక్ట్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు పేరు ఎం రమేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు, పేరం రమేష్ మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో డ్రైవర్ గా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కానుగంటి శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి రావలసిన ఇన్సూరెన్స్ హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా 30 లక్షల రూపాయలు ఇప్పించాలని, మృతుని కుటుంబానికి చెందిన వ్యక్తులకు పవర్ ప్లాంట్ లో అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పవర్ ప్లాంట్ లో నిర్వహిస్తున్న అనేకమంది కార్మికుల యొక్క పనిని ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు, విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, పవర్ ప్లాంట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈడీనీ కోరారు,

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కృష్ణ, మల్లేష్, శ్రావణ్ కుమార్, రాజిరెడ్డి, మనోజ్, నరేష్, తిరుపతి రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలన

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 26:

జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మద్దికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున భీమారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్ సందర్శించారు, రైతులతో మాట్లాడుతూ వరి పొలం పూర్తిగా తడి ఆరిన తర్వాతనే వరి నీ కోయాలని, పంట కోసి సమయంలో హార్వెస్టర్ ఫ్యాన్ స్పీడ్ 18-20 ఆర్పిఎం ఉండే విధంగా రైతులు చూసుకోవాలని తద్వారా నాణ్యమైన వడ్లు వస్తాయని, వడ్లు 17% తేమ



ఉండేలా రైతులు చూసుకోవాలని అన్నారు, వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతం సృజన్, ఉన్నారు

# టేకుమట్ల లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 26:

జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో శనివారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించారు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా సత్యనారాయణ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ గుండు తిరుపతి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, జక్కుల వెంకటేశం, మూదం రమేష్, గోనె నరసయ్య, గడ్డం ప్రసాద్ గౌడ్, ఈగ సురేందర్, మంతెన లక్ష్మణ్, సంపత్ రెడ్డి పాల్గొన్నారు

# చొప్పదండిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలో శనివారం పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదిగా పుర వీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు 100 మంది ప్రత్యేక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజల భద్రతకు పోలీసులు నిత్యం అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చొప్పదండి ఎస్సై



మామిడాల సురేందర్, రామడుగు గంగాధర పోలీస్ స్టేషన్ ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.26) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,గడ్డం బాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ గడ్డం బాలకృష్ణ గౌడ్,డైరెక్టర్ సత్తయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,నారగోని మహేష్ గౌడ్,పంజాల గణేష్ గౌడ్,లాలయ్య గౌడ్, కోరిమెళ్ళ కృష్ణారెడ్డి కాసుల జంగయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,బెండ ప్రవీణ్,సామల వేణు,ప్రవీణ్ గౌడ్,రొడ్డ శీను,యూత్ కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివకుమార్, గోరుగంటినరేష్,ఉప్పలంచిశ్రీకాంత్,విజయ్,నాగరాజ్,రైతులు దేవరపల్లి లక్ష్మీనారాయణ,లక్ష్మయ్య,దండ బోయిన రమేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్

వెల్దండ,ఏప్రిల్, 27(జనసముద్రం న్యూస్)

ఎక్కయిపల్లి గ్రామంలో ఈర్ల పల్లి రోషమ్మ భర్త బాలయ్య అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా రమావత్ అంజి వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అనంతరం గ్రామంలో ఎండి ఉస్మాన్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది ఆ కుటుంబాన్ని కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా మూడు కుటుంబాలకు 5000 చొప్పున మూడు కుటుంబాలకు 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఆపద వచ్చినా మీ ముందు ఉంటా అధైర్య పడొద్దు దైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో ఎండి మోయిఎన్ ఈర్ల పల్లి సింహాద్రి నవీన్ ఈర్ల పల్లి శ్రీను ఈర్ల పల్లి నరసింహ అశోక్ సురేష్ నేనావత్ మల్లేష్ ఆంజనేయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.26) జనసముద్రం న్యూస్

ఆలేరు మార్కెట్ యార్డులో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.కేంద్రంలో ధాన్యం అమ్మకానికి తీసుకువచ్చిన రైతులకు అన్నిరకాల సౌకర్యాలను కలిపించాలని,మాఇచర్ రాగానే సకాలంలో వడ్లను కాంట వేయాలని,లారీల ఇబ్బందులు,మిలర్ల ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకు రావాలని,తూకం విషయంలో నియమ నిబందలను పట్టించాలని ఎలాంటి అవకతవకలులేకుండాచూడాలని,కేంద్రంనిర్వాహకులకు తెలియచేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఎఫ్ పి ఓఇంచార్జ్ మరియు ఏ ఈ ఓ,మార్కెట్ యార్డు అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.26) జనసముద్రం న్యూస్

బీబీనగర్ ఎమ్మార్వో కార్యాలయం నుండి గ్రామ పంచాయితీ కార్యాలయం వరకు ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం రోజున జై-బాపు,జై-భీమ్,జై-సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ,అంబేద్కర్‌నుగౌరవించుకోవాలని,రాజ్యాంగాన్ని పరిరక్షించాలని,దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్నిఅవమానిస్తూ,కించపరుస్తూ,వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తూ,అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని దిశ నిర్దేశం చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో




పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు,స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,గూడూరు మహిపాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,కాసుల సత్యనారాయణ గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,నారగోనిమహేష్‌గౌడ్,కొరిమిల్ల కృష్ణారెడ్డి,మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,బెండ ప్రవీణ్, సామలవేణు,యూత్ కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి,సోమశివకుమార్,రంగోళ్ళవంశీ ముదిరాజ్, గోరుకంటినరేష్,ఉప్పలంచి శ్రీకాంత్,విజయ్,కాసుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తున్న కేసీఆర్

**- రాష్ట్రమంతట ఎన్ని సభలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.ఎర్రోళ్ల చైతన్య**
**- బిఆర్ఎస్ రజతోత్సవ సభ పేర్లతో హంగామా సృష్టిస్తున్న కల్వకుంట్ల ఫ్యామిలీ**
**- రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి అప్పుల పాలు చేసిన కెసిఆర్ కుటుంబం ఇంటిల్లిపాది అధికారాన్ని అనుభవించిన వైనం**



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 26:

యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తూ ఒకపక్క ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిష్టాత్మక నిర్ణయాలకు అడ్డుపడుతూ తెలంగాణ వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

బి ఆర్ ఎస్ వాటికి రజతోత్సవ సభ పేర్లతో హంగామా సృష్టిస్తున్నారు, ఇదంతా రాజకీయా లబ్ది కోసమే ఉనికి కాపాడుకోవడం కోసం వ్యక్తిగత స్వప్రాజనాల కోసమే ఈ రజతోత్సవాలు తప్ప ప్రజలకు గాని తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి లాభం చేయకూడదని తెలంగాణ ప్రజలు నిర్మించిన ఉద్యమంలో ఎన్నో పోరాటాల ఫలితం ఎందరో త్యాగజనుల కృషి విద్యార్థులు యువకులు మేధావులు సకలజనులు ఉద్యమించి తెచ్చిన తెలంగాణలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే తెలంగాణ అమరవీరులను విస్మరించి యావత్తు తెలంగాణ ప్రజలను గాలికి వదిలేసి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు కెసిఆర్ కుటుంబం ఇంటిల్లిపాది అధికారాన్ని అను భవించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని నేను రాష్ట్రానికి కాపల కుక్కలాగాఉంటాననిచెప్పిదళితులనుమోసంచేశాడు.

దళితులకు మూడు ఎకరాల భూమి, పంపిణీ చేయడంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైంది రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అమలు చేయలేక దళిత సమాజాన్ని నిరాశపరిచారు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎసి ఎస్టి బిసి ప్రజలు పదేళ్లపాటు ఎదురు చూసి నిరాశకు గురైనారు, ఈరోజు అధికార దాహం కోసం ప్రజలను మళ్లీ మభ్యపెట్టడానికి 25వ రజతోత్సవ సభ పేరుతో ప్రజల్ని మోసం చేయడానికి కెసిఆర్ మళ్లీ వస్తున్నాడు. రాష్ట్రమంతట ఎన్ని సభలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది. ఇది ప్రజా ప్రభుత్వం హుస్నాబాద్ గడ్డ ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట ఇక్కడ మీరు ఎన్ని సభలు పెట్టిన ఎగిరేది కాంగ్రెస్ జెండా నే, హుస్నాబాద్ బాదుషా,పొన్నం ప్రభాకర్ గౌడ్. ఇక్కడ కేసీఆర్ కుటుంబం పోటీ చేసిన ఇక్కడ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే. అని అన్నారు.యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, జక్కిడి శివ చరణ్ రెడ్డి గారిపై తప్పుడు అసత్య ఆరోపణలు చేస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే క్షమాపణలు చెప్పాలి.లేకపోతే యూత్ కాంగ్రెస్ నాయకులు మీ బిఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరుగనియమని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నాము.

యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య.యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ. సుమన్ గౌడ్.

# ఉపాధి శ్రామికుల వేతనాలు రూ.300 పైనే అందేలా పనులు చేపట్టండిజిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు




జనసముద్రం న్యూస్ నరసరావు పేట, ఏప్రిల్ 26

జిల్లాలో ఉపాధి హామీ శ్రామికుల సగటు వేతనం రూ.300 పైనే ఉండేలా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు.

స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రోజుకు 90 వేల శ్రామికులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా నిర్దేశించగా సగటున 50 శాతం మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీఎం లు ఉపాధి కల్పనలో రోజు వారీ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేయాలన్నారు.

జిల్లాకు మంజూరైన 6500 ఫారం పాండ్లకు గానూ 2,200 ఫారం పాండ్ల నిర్మాణానికి అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఇప్పటికే అనుమతులు పొందిన 4,341 పాండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు.

దాదాపు 12,000 కి.మీ మేరకు కాల్వల పూడిక తీత పనులు, 553 చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, డ్వామా పీడీ సిద్ధ లింగ మూర్తి, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ములకలచెరువు లో ఈతకు వెళ్లి నలుగురు మృతి

జనసముద్రం, మదనపల్లి, మొలకళచెరువు, 26 ఏప్రిల్ 25:

పాత మొలకలచెరువు పెద్ద చెరువులో ఈతకు వెళ్లి నలుగురు మృతి చెందారు. బట్టలు ఉతకడానికి వచ్చిన తల్లిదండ్రులతో కలిసి వచ్చిన లావణ్య (12) నందకిషోర్ (10), పక్కయింటి అమ్మాయి నందిత (11) చెరువు లో ఈత కోసం దిగుతుండగా మునిగిపోతున్న సమయంలో కేకలు వేయగా అక్కడే ఉన్న లావణ్య తండ్రి మల్లేష్ చిన్నారులను రక్షించే క్రమంలో మునిగిపోయాడు. మృతి చెందిన వారిని గజ ఈతగాళ్ల సాయంతో మొలకలచెరువు పోలీసులు వెలికితీశారు. మృతి చెందిన వారు మల్లేష్ (36), లావణ్య (12 ),నందితా (11 ), నందకిషోర్ (10) సంవత్సరాలుగా గుర్తించిన పోలీసులు. మృతి దేహాలను చూసి కన్నీటి పర్యంతం అవుతున్న మృతుల కుటుంబాలు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.26)

జనసముద్రం న్యూస్ కీసర మండలం చీర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న సప్తదశ 17వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న బిజెపి సినియర్ నాయకులు ఆచారి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఘట్కేసర్ మండల మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా అద్యక్షులు బుద్ధి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుమల్ రెడ్డి,స్థానిక మండల బిజెపి నాయకులు కోల బాల్ రాజ్ యాదవ్ మరియు ఏలూరి సత్యనారాయణ,చిందం నగేష్,ముత్యం,కోల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ ఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నీ కలిసిన టీడీపీ బృందం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 26, మాచర్ల:

మచిలీపట్నంలో మాజీ ఎంపీ, మరియు ఏపీ ఎస్ ఆర్టీసీ ఛైర్మన్ 'కొనకళ్ళ నారాయణ'ని పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, టీడీపీ మాచర్ల టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పంగులూరు అంజయ్య, బండ్ల శ్రీను, షేక్ మోసీన్, మహిళా కార్యకర్తలుమరియు వార్డు కౌన్సిలర్స్ శనివారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

## కీ"శే"యేచూరి సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో

జనసముద్రంన్యూస్,
ఏప్రిల్ 26, కారంపూడి:

పల్నాడుజిల్లామాచర్లనియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం కీర్తిశేషులు



యేచూరి సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాలు సహకారం అందించిన యేచూరి అన్నపూర్ణమ్మ కుమారుడు యేచూరి ఫణేంద్ర ధర్మపత్ని ప్రియాంక అల్లుళ్లు కూతుళ్లు గర్రె శరత్ బాబు ధర్మపత్ని స్రవంతి దేసు తేజ ధర్మపత్ని సౌజన్య మరియు కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద్ 300 మందికి భోజనాలు నిర్వహించడం జరిగినది ఈ నారాయణ సేవా కార్యక్రమంలో చిట్టిపోలు పూర్ణచంద్ర ధర్మపత్ని సంధ్యారాణి, అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, చింతల శారద,గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.